కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 22, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పనుల పురోగతిని
# పర్యవేక్షించాలి

### అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్: అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మిగతా 2లో..

## మధిరలో పర్యటించిన జిల్లా న్యాయమూర్తి

5



# చైర్మన్ పదవికి అనర్హుడు

- డిసిఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు అవినీతి అక్రమాలపై కేసులు నమోదు చేయాలి
- దొంగ పహాణీలతో భారీగా రుణాలు పొందారు
- విలేఖరుల సమావేశంలో గంగదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు




ఖమ్మం, జనవరి 21, కెరటం న్యూస్: డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు తన పదవిని అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని చైర్మన్ పదవికి అనర్హులుగా ప్రకటించి అతనిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్లు పాసంగులపాటి లక్ష్మినారాయణ, పొనుగోటి రమేష్‌బాబు, షేక్ బ్రహ్మాం, లక్ష్మిదేవిలు ఆరోపించారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మిగతా 2లో..

# ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

### శత వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు

ఖమ్మం, జనవరి 21, 2024 (ఆదివారం): ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన "లెనినిజం – సమకాలీన ప్రపంచం" అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ



సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి మిగతా 2లో..



## ఎంపీ రవిచంద్రతో కేఏ పాల్ భేటీ



హైదరాబాద్, కెరటం న్యూస్: రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో.. ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన కేఏ పాల్.. ఆయనతో సుమారు గంట పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో కాపుల స్థితిగతులు.. రాజకీయ చైతన్యం.. కాపుల ఓటు బ్యాంకు.. ఐక్యత.. రాబోయే ఏపీ ఎన్నికల్లో కాపులు తీసుకోవాల్సిన నిర్ణయాధికారం తదితర అంశాలు వీరి మధ్య చర్చ కు వచ్చాయి.

## చైర్మన్ పదవికి అనర్హుడు

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాయల శేషగిరిరావు తన కుటుంబ సభ్యులకు ఎటువంటి భూమి లేనప్పటికీ దొంగ పహాణీలు సృంష్టించి పెద్దఎత్తున రుణాలు తీసుకున్నారని విమర్శించారు. రాయల దయానా భర్త రేవంత్ కుమార్ పేరుతో 3 ఎకరాలు, రాయల యమున భర్త రఘునందన్ ఖాతా నెంబర్ 1838తో భారీగా రుణాలు పొందారని అదేవిధంగా రాయల శేషగిరిరావు, రాయల రేవంత్ కుమార్, రాయల పద్మావతి పేరులతో రుణాలు పొందారని ఆరోపించారు. జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి 2018 అక్టోబర్ 24న 27లక్షల వాహన రుణం రాయల శేషగిరిరావు పొందారని ఆరోపించారు. ఈ రుణం గత సంవత్సరం జనవరి 24లోగా చెల్లించాల్సి ఉండగా నేటికి ఇంకా 25 లక్షల 93వేల 969రూపాలయలు చెల్లించకుండా ఎగనామం పెట్టాడని అతనికి నోటీసులు ఇచ్చినా కూడా బాకీ చెల్లించలేదని, అదీకాక అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తన పదవిని అంటుపెట్టుకొని ప్రజాధనాన్ని కాజేశాడని ఆరోపించారు. దొంగ పహాణీలు సృష్టించి గంగదేవిపాడు సొసైటీలో రుణాలు పొంది విదేశాలకు పారిపోయిన రాయల దయానా భర్త రేవంత్‌కుమార్ పాస్ పోటో వీసాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డిసిఎంఎస్ చైర్మన్‌గా ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడిన రాయల శేషగిరిరావుపై సివిల్ , క్రిమినల్ కేసులు నమోదుచేసి ఆ పదవికి అనర్హుడని అధికార యంత్రాంగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కన్నెపోగు రుక్మిణి, జి వెంకట్, వి రాములు, సిహెచ్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని లెనిన్ ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని కూడా బలపరిచారని తెలిపారు. బ్రిటిష్ వలస పాలన అంతం కావాలని, అందుకోసం పోరాడుతున్న భారత ప్రజలకు లెనిన్ సంఘీభావం తెలిపారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల పౌకర్యాలు అందాలని, అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమని లెనిన్ భావించారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు, డా.భారవి తదితరులు పాల్గొన్నారు.

# పనుల పురోగతిని పర్యవేక్షించాలి




(మొదటి పేజీ తరువాయి..)

ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషిస్తూ దాడిచేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం, జనవరి 21, కెరటం న్యూస్: ఎటువంటి ఫిర్యాదు లేకుండానే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కులంపేరుతో దూషిస్తూ దాడిచేసిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని గోపి వినయ్‌కుమార్ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వినయ్‌కుమార్ మాట్లాడుతూ...జనవరి 14న పాలేరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో వీది కుక్క రెండు సవంత్సరాల బాలుడిని తీవ్రంగా కరచి గాయపరచడంతో కాలనీ వాసులు ఆవేధనతో అధికారులు పట్టించుకోవడంలేదని సోషల్ మీడియాలో రంగస్థలం వాట్సాప్ గ్రూపులో వస్తే నేను కూడా స్పందించి గ్రామ సెక్రటరీ, మిగతా సిబ్బంది తక్షణమే స్పందించి కుక్క




కరచిన బాలుడికి చికిత్స అందించాలని, కుక్కల బెడద లేకుండా నివారణ నిమిత్తం జిల్లా అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని వాట్సాప్ గ్రూపులో మెస్సేజ్ చేశాను. జనవరి 16న కూసుమంచి పోలీస్ అధికారి రాత్రి 7 గంటలకు పిలిపించి కుక్క కరిస్తే నీ కెందుకురా అని దుర్భషలాడి మాదిగ కులంపేరుతో దూషించి కొట్టాడని వినయ్‌కుమార్ ఆరోపించాడు. దూషించి కొట్టిన పోలీస్ అధికారి వలన నాకు ప్రాణభయం ఉందని, అక్రమ కేసు పెట్టైనా జైలుకు పంపుతాడని భయపడి ఇట్టి విషయమై జిల్లా సిపి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేశానని తెలిపాడు. జిల్లా అధికారులు విచారణచేసి సదరు పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ విలేకరుల సమావేశంలో రాంబాబు, రవీంద్రనాయక్, భద్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ మార్గం సదా అనుసరణీయం

- అన్ని సమస్యలకు కమ్యూనిజమే పరిష్కార మార్గం
- లెనిన్ శత వర్ధంతి సభలో బాగం




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: లెనిన్ మార్గం ప్రపంచ మానవాళికి సదా అనుసరణీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలన్నింటికి పరిష్కార మార్గం చూపగలిగేది కమ్యూనిజం మాత్రమే అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్కి జానిమియా అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో బాగం మాట్లాడుతూ 1870లో జన్మించిన లెనిన్ ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన మార్గన్వేషణ చేశారన్నారు. ఒక పరిష్కార మార్గాన్ని చూపిన లెనిన్ ప్రపంచ పరిధిలో మరిచిపోలేని మహోన్నత వ్యక్తి అన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క తీరు తెన్నులు దాని పతనాన్ని గురించి వందేళ్ల క్రితమే లెనిన్ వివరించారని ఆయన తెలిపారు. వర్గ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడిదారి సమాజ అంచ దశను ప్రస్తుతం దేశంలో చూస్తున్నామని అవినీతి దేశంలో తారా స్థాయికి చేరిందని ప్రజాస్వామ్య లౌకిక సూత్రాలకు తూట్లు పొడిచే రీతిలో బిజెపి వ్యవహరిస్తుందన్నారు. రాముని పేరుతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకుని అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తుందని హేమంతరావు ఆరోపించారు. రామ జపం కంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ వాటి అనుబంధ సంఘాల మోడీ భజన ఎక్కువగా సాగుతుందని ఆయన తెలిపారు. మతం పేర కులం పేర విభజన తీసుకు రావడం ద్వారా రాజకీయ లబ్ధి పొందెందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని ప్రజలు గ్రహించాలన్నారు. లెనిన్ చెప్పినట్లుగా ప్రజలను దగా చేసి పాలకులు స్వార్ధపర శక్తులతో చేతులు కలిపి పాలన సాగిస్తున్నారని ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా సాగాల్సిన పాలన అధికార పరిరక్షణ లక్ష్యంగా సాగుతుందని ఆయన తెలిపారు. లెనిన్ మరణించి వందేళ్లు గడచినా ఆయన పేరు నేటికీ ఒక చోదక శక్తిగా పని చేస్తులదన్నారు. ప్రజా పోరాటాలు పార్టీ విస్తరణ, ఐలోపేతం లక్ష్యంగా పనిచేయడమే లెనిన్కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, ఇటికాల రామకృష్ణ, బోడా వీరన్న, పూర్ణ, నూనె శశిధర్, సైదా, చానా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఉపాధ్యాయుల పదోన్నతులలో ఉన్న ఆటంకాలను పరిష్కరించి వెంటనే పదోన్నతులు,బదిలీలు నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టి.వి.యం. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శ్రీమతి దండేల రాణి సభావేదిక నందు ఏ. వినోద్ రావు అధ్యక్షతన మధిర మండల మహాసభ జరిగింది.. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కోర్టులో ఉన్న సమస్యను పరిష్కారం చేసి నిలిచిపోయిన పదోన్నతులను వెంటనే చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉత్తర్వులు ఇవ్వాలని, పిఎఫ్ఆర్డిఏ బిల్లు రద్దు చేసి దేశవ్యాప్తంగా పాత పెన్షన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సర్వశిక్ష , కేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలను వెంటనే చెల్లించాలని, వీరందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని, భోజన రేట్లు పెంచి, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317 జీవో అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డిఎస్సీ నిర్వహించాలని కోరారు. అనంతరం మధిర మండల ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ వలి మహాసభకు సంబంధించిన కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. కోశాధికారి లాల్ అహ్మద్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. మహాసభల ప్రారంభానికి ముందుగా ఎస్ టీ ఎఫ్ ఐ పతాకాన్ని కస్తూరి భాయి, టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ మహాసభలో పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏ. రాంబాబు ను సత్కరించనైనది. అనంతరం 2024-25 సంవత్సరానికి గాను నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఎన్నికల అధికారిగా జి. రామకృష్ణ వ్యవహరించారు.




## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించిన టేకులపల్లి గురుకుల విద్యార్థినిలు

**ఖమ్మం, జనవరి 21, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా మధిరలో స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఖమ్మం టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 నందు పి.శ్రీవల్లి,అండర్ 13 బి.దివ్య 2 గోల్డ్ మెడల్స్ అలాగే టి.పుణ్యశ్రీ,వి. వర్షిత లు2 సిల్వర్ మెడల్ లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను,కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్,పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కష్టజీవుల రాజ్యం రావాలి

- సిపిఐ కార్యాలయం అజయ్ భవనంలో లెనిన్ శత వర్ధంతి వేడుకలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** దోపిడీ, అసమానతలు,ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలని,ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని లెనిన్ వర్ధంతి సభలో సిపిఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు అభిప్రాయపడ్డారు.ప్రథమ సోషలిస్టు రాజ్య స్థాపకులు వి.ఐ.లెనిన్ శత వర్ధంతిని మడుపల్లి సిపిఐ కార్యాలయం అజయ్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో శేషగిరి మాట్లాడుతూ,సామ్రాజ్యవాద శక్తుల నుంచి విముక్తి కోసం ప్రజల పక్షాన నిలబడి సాయుధ పోరాటం నడిపి విజయం సాధించిన ఘనత లెనిన్‌కే దక్కిందన్నారు.లెనిన్ నూరేళ్ల కిందట అస్తమించినా ఆయన స్ఫూర్తి నేటి కమ్యూనిస్టులకి ఆదర్శం అన్నారు.ఈ సభలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్,మడుపల్లి గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి చిలివేరు శ్రీనివాసరావు రావు,ఎస్ కే కొండ,రంగు నాగ కృష్ణ,అప్పారావు,రామకృష్ణ,బుల్లి రావు,తదితరులు ఉన్నారు.

## భద్రాచల ఏఎస్‌పి పరధోజ్ పంకజ్ నీ సాల్వాతో సన్మానించిన ప్రజాప్రతినిధులు బిఅర్ఎస్ పార్టీనాయకులు

**కెరటం న్యూస్ జనవరి 21 దుమ్ముగూడెం:** ములకపాడులో రెండు కోట్ల రూపాయలతో ప్రభుత్వ క్రీడా మైదానం మంజూరు కి కృషి చేసినందుకు గాను కృతజ్ఞత తెలుపుతూ ములకపాడులో జరగనున్న వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన భద్రాచలఏ ఎస్.పి. పరథోజ్ పంకజ్ నీ బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సాల్వా తో సన్మానించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించేందుకి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇటువంటి క్రీడలు ఎంతో దోహద పడతాయని మండలంలో క్రీడా మైదానం లేక ఎన్నో ఏండ్లుగా క్రీడాకారులు ఇబ్బందులను ఎదుర్కొంటు ఉన్న సమయంలో పోలీస్ శాఖ వారి ప్రోత్సఅహంతో నిర్మిస్తున్న క్రీడా మైదానం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని



అన్నారు ఈక్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేసిన దుమ్ముగూడెం పోలీస్ వారికి సహకరించిన భద్రాచలం ఏ ఎస్ పి కి ధన్యవాదములు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మీ. జడ్పిటిసి.తెల్లం సీతమ్మ.పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు.పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. పార్టీ ఎస్సీ సెల్ల్ మండల అధ్యక్షులు మోతుకురి శ్రీకాంత్.పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామరావు.తోట రమేష్ కెల్లా శేఖర్.కొత్త మల్లేష్.ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులకు సత్కారం



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ఖమ్మం ఐ డి ఓ సి కలెక్టరేట్ లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన వారిని "పే బ్యాక్ టు సొసైటీ" తరపున సన్మానించి డా బి ఆర్ అంబేద్కర్ మేమేంటోని అందజేస్తున్న సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, డా.ఎస్ వెంకటేశ్వర్లు , కే యు వరంగల్ , చింతమాల నాగేశ్వరావు డి ఈ , రాధాకృష్ణ రవీందర్ లు అంబేద్కర్ ఆశయాలను విజ్ఞాన కే%శీ%ద్రాలను నియోజకవర్గంలో నిర్మించి నిరుద్యోగ పేద యువతకు అవకాశాలు కల్పించి ఆదర్శ ఎమ్ ఎల్ ఏ గా నిలవాలని కోరినారు . వారు దానికి సానుకూలంగాఅదే మా మొదటి లక్ష్యం తో పాటు వైద్యం లోను పేదలకు అందరికి అందేలా చేస్తామని తెలియజేశారు.

## ఠాగూర్ దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల లోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు గారు సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాపారావు కోఆర్డినేటర్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ దూర విద్యా కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చదువు మధ్యలో మానేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించిందని దానిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఆదివారం జరిగే ప్రతిరోజు క్లాసుకి హాజరై తమ నైపుణ్యాన్ని పెంచుకొని మంచి మార్కులు సాధించటం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. స్థానికంగా ఉన్న వైరా ఠాగూర్ దూర విద్యా కేంద్రం ఫలితాలలో అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు గారు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు,కౌన్సిలర్స్ లింగారావు, నాగలక్ష్మి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.



# షిఫా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు





మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రంథాలయం నందు షిఫా ఛాతి అండ్ మెటర్నటి హాస్పిటల్ మధిర వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపు నందు డాక్టర్ మహ్మద్ అమ్జద్ షరీఫ్ పలు రకాల వ్యాధులకు సంబంధించిన వారిని పరీక్షించి తగిన మందులను అందించారు. ఈ ఉచిత క్యాంప్ ను మడుపల్లి గ్రామ ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు.

# మధిర పట్టణ అభివృద్ధికి ప్రణాళిక

- కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల సమావేశం



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: ఆదివారం మధిర పట్టణం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణంలో డివిజన్లో నెలకొన్న సమస్యలపై క్లస్టర్ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాలతో మధిర పట్టణంలోని డివిజన్లో అభివృద్ధి చేయాల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది.. డివిజన్లో నెలకొన్న సమస్యలు అభివృద్ధి పనులను డివిజన్ల వారీగా భట్టి విక్రమార్కకి దరఖాస్తు చేయడం జరిగింది.. ఈ సమావేశంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు షేక్ బాజీ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, యన్నం కోటేశ్వరరావు, డివిజన్ కమిటీ అధ్యక్షులు బోలెద్దు రాజేంద్ర, మోదుగ బాబు, పుల్లూరి బాబు, మైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావు, రామారావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, బాహాటం శ్రీనివాసరాజు మొదలవారు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ విప్లవం సాధించడానికి లెనిన్ స్ఫూర్తిగా తీసుకోవాలి

- గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ శత వర్ధంతి సభను ఆదివారం జనవరి 21వ తేదీన ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలు లెనిన్ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వం రావు ప్రసంగిస్తూ, లెనిన్ పెట్టుబడిదారీ దేశమైన రష్యాలో కార్మిక వర్గాన్ని, పేద ప్రజలను మెజారిటీని చైతన్యపరిచి, జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి అక్టోబర్ విప్లవాన్ని సాధించారని అన్నారు. ప్రపంచ దేశాలలో సామ్రాజ్యవాద పెత్తనం సాగటాన్ని వ్యతిరేకిస్తూ పెట్టుబడి దారి వ్యవస్థ అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అని సిద్ధాంత గ్రంథాన్ని రచించి దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని వీధుల్లోకి తీసుకొచ్చి పోరాటాలు నిర్వహించారని అన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ దోపిడీ విధానాన్ని కుల దోయడానికి కార్మిక వర్గం, రైతు కూలీలు,పీడీత ప్రజలు ఏకం కావాలని సోషలిజాన్ని భారతదేశంలో నెలకొల్పటానికి ప్రజల సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామయ్య,ఆవుల అశోక్, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆజాద్, నగర కార్యదర్శి డి చందు, వీడియోస్ జిల్లా కార్యదర్శి బి వెంకటేషు, టూ టౌన్ కార్యదర్శి ఎస్కే సత్తార్మియా, అశోక్, ప్రసాదు,అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బియ్యం నిత్యవసర వస్తువులు వితరణ

కెరటం న్యూస్ జనవరి 21 దుమ్ముగూడెం : గత మూడు రోజుల క్రితం మండలం పరిధి మారాయిగూడెం గ్రామానికి చెందిన కారం రామకృష్ణ కి చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి గురి కావడంతో సర్వం కోల్పోయి ఆ కుటుంబం నీస్సయ స్థితిలో ఉన్న విషయం తెలిసిందే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది ఆ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు 50 కేజీ ల బియ్యం, కంది పప్పు, 5 కేజీల మంచి నూనె, గోధుమ రవ్వ , సబ్బులు, షాంపులు ,



పంచదార , టీ పొడి , ఉప్పు , పసుపు , కారం ,కూరగాయలు , బాధిత కుటుంబానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి చేతుల మీదుగా అందజేశారు.అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులకు ఆర్థిక సహకారం అందించిన ట్రస్టు నిర్వాహకులకు రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్న కారం రామకృష్ణ కుటుంబానికి దాతలు తమ వంతు వ సహాయ సహకారాలు అందించాలని కారం పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు బూరం.నవీన్ , కనకం.శ్రీకాంత్ , గ్రామీణ వైద్యులు షేక్ అజీజ్, సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య , సోంది. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ

కెరటం న్యూస్ జనవరి 21 దుమ్ముగూడెం : దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామ క్రీడాకారులకు, వాలీబాల్ టీముకు బిఆర్ఎస్ డివిజన్ నాయకులు ఉబ్బ వేణు క్రీడా దుస్తులను వితరణగా అందజేశారు ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ దోమల రమేష్ చేతుల మీదుగా అంజి పాక గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు ఆయన చేతుల మీదుగా దుస్తులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉబ్బ సంపత్ ఉబ్బ చంటి అంజుబాక గ్రామపంచాయతీలో యూత్ పాల్గొన్నారు



# దేశవ్యాప్తంగా మైనారిటీలపై దాడులు ఆపాలి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** దేశవ్యాప్తంగా క్రైస్తవులు, ముస్లింలపై దాడులు ఆపాలని తెలంగాణ క్రైస్తవ ముస్లిం ఐకాస నేతలు డిమాండ్ చేశారు. ఐకాసా ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం అంబేద్కర్ భవన్ జరిగిన సమావేశంలో తెలంగాణ యూత్ ఐకాస, టీసిఎం చైర్మన్ అజయ్ మద్దిశెట్టి, ఉమ్మడి ఖమ్మం జిల్లా యూత్ ఐకాస అధ్యక్షులు షేక్ జాన్ పాషా, ప్రముఖ న్యాయవాది ముస్లిం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ అసద్, యూనివర్సల్ రీసెర్చ్ సెంటర్ తెలంగాణ జనరల్ సెక్రెటరీ డాక్టర్ షేక్ ఖిజార్, సామాజిక ఉద్యమకారులు ముస్లిం జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ... అన్ని మతాలను గౌరవించాల్సిన లౌకిక దేశంలో కొన్ని పార్టీలు మతం పేరుతో ప్రజల్లో చిచ్చు పెట్టి ఓట్లు అడగటం సిగ్గుచేటు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీసిఎం ఐకాస ఐక్యంగా ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. త్వరలో లక్ష మందితో ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో షేక్ ఖాజా హుస్సేన్, హఫీజ్, జాహిద్, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ మతిన్ , జమాతే ఇస్లామీ హింద్ గౌస్ ,యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరియు, క్రిస్టియన్ ముస్లిం మత పెద్దలు, షేక్ అజీజ్ , ఉమర్ ఫయాజ్ ,నాయకులు షేక్ షరీఫుద్దీన్, మట్టి ప్రసాద్, షేక్ అఫ్జల్,హఫీజ్,ఆవాస్ కమిటీ జిల్లా నాయకులు షేక్ బాబు, వి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొలి సోషలిస్ట్ విప్లవ సాధకుడు




## ఘనంగా కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి

**పెనుమూరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** సిపిఎం పార్టీ వి ఎం బంజర్ చలమాల సూర్యనారాయణ భవనం నందు లెనిన్ శత వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది గుడిమెట్ల బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు లు మాట్లాడుతూ ఒక విప్లవకర పార్టీకి ఉండవలసిన మార్క్సిస్టు సిద్ధాంతం ఆచరణను ముందుకు తీసుకు పోవడంలో లెనిన్ చేసిన కృషి చాలా ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.రష్యా విప్లవ కాలంలో లెనిన్ తన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా కష్టపడ్డాడు అని అన్నారు,కేంద్రీకృత ప్రజాస్వామ్య పునాదులపై కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో లేనిది ప్రత్యేక స్థానం లెనిన్ దృష్టిలో పార్టీ నిర్మాణం విప్లవ సిద్ధాంతంతో అంతర్భాగం ఏమి చేయాలి అనే చిన్న పుస్తకంలో విప్లవ సిద్ధాంతం లేకుండా విఫలం ఉండదు అని నొక్కి మరీ చెప్పడం జరిగింది. 1902లో ప్రచురితమైన ఈ పుస్తకంలో సరైన పార్టీ మాత్రమే విప్లవ సిద్ధాంతాన్ని విప్లవోద్యమంగా మలచగలదని విషాధికరించి చెప్పాడుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండ సత్యం,తాండ్ర రాజేశ్వరరావు, నల్లమల అరుణ ప్రతాప్, మిట్టపల్లి నాగమణి, చలమల నరసింహారావు, సీతారాములు, కొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటి హాల్ నిర్మాణం కొరకు రూ 15000 వితరణ అందించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ సలహా దారు కొర్స వెంకటేశ్వర్లు



**కెరటం న్యూస్ జనవరి 21 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం పరిధి కొత్తపల్లి గ్రామంలో ఆదివాసుల కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ సలహాదారు కొరస వెంకటేశ్వర్లు ( కె వి) తన వంతుగా 15000/- రూపాయాలు వితరణగా గ్రామస్తులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాల్లో ఆదివాసుల సమస్యల సమావేశాల కొరకు ఆదివాసి ఉద్యమ సమావేశం ల కొరకు కార్యచరణ కోసం కమ్యూనిటీ భవనాలు చాల అవసరమని అన్నారు రానున్న రోజుల్లో భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలలా నడిబొడ్డున ఆదివాసిల కమ్యూనిటీ హాలుల ఏర్పాటు చేసుకోవడం కొరకు ఆదివాసి సమాజం కృషిచేయాలసిన అవసరం ఉందని అన్నారు ప్రతి మండలానికి చెందిన ఆదివాసి ఉద్యోగస్తులు విద్య మేధావులు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేసే దిశగా తమ వంతు ప్రోత్సాహం చూపాలన్నారు కార్యక్రమంలో కొత్త పల్లి ఉప సర్పంచ్ కొర్స రామచంద్రయ్య గ్రామ పటేల్ రేసు జానీకి రామయ్య మాజీ సర్పంచ్ రేసు వీరాస్వామి కల్లూరి ప్రసాద్ రామాచారి రేసు రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధిరలో పర్యటించిన జిల్లా న్యాయమూర్తి



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభించి, నిర్వహించుటకు గాను భవనాలను పరిశీలించు నిమిత్తం ఖమ్మం జిల్లా న్యాయమూర్తి జగ్జీవన్ కుమార్ ఆదివారం మధిర విచ్చేశారు. ఈ సందర్భంగా మధిర లోని సమీకృత రైతుబజార్, మార్కెట్ యార్డ్ భవనాలను పరిశీలించారు. అదేవిధంగా మధిర పాత కోర్ట్ భవనంలో ఉన్న రికార్డు రూమ్ ను వెంటనే తరలించి ,కొత్త భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆర్ ఎండ్ బి అధికార్లకు సూచించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాధ్య మైనంత తొందరగా సబ్ కోర్ట్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు . అందుకుగాను మధిర ప్రాంత ప్రజల తరపున న్యాయవాదులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మధిర కోర్ట్ న్యాయమూర్తి శ్రీ టి. కార్తీక్ రెడ్డి, మధిర తహశీల్దార్, ఆర్ ఎండ్ బి అధికారులు, మున్సిపల్, మార్కెటు యార్డు ,పోలీసు అధికారులతో పాటు న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

వనం నాగయ్య, కెరటం న్యూస్

**ఒకే ఒక్క ఎకరం సాగుచేసుకునే** రైతు కొడుకు.. సాగు భూమిలో తన తండ్రిని నిశితంగా పరిశీలించి చిరుప్రాయంలోనే రైతు కష్టం ఏంటో కండ్లారా చూసిండు.. ఇంటికి పెద్ద కొడుకుగా పుట్టినందుకు తన తలరాత మార్చుకోవాలని కలలు గన్నాడు.. కదిలే కాలంతో పోటీ పడి లక్ష్యం విసిరన బాణంలా అనుకున్నది సాధించాడు.. రంగరాయ మెడికల్ కాలేజీ చరిత్రలో 9గోల్డ్ మెడల్స్ సాధించిన దిగ్గజ వైద్యుడు. కాలాన్ని జ్ఞానాన్ని ఒడిసి పట్టి మానవాళిని అతలాకుతలం చేస్తున్న కిడ్నీ వ్యాధిని బాగుచేసే పనిలో ముప్పై ఏండ్లుగా అవిశ్రాంతంగా వైద్య సేవలు అందిస్తూ వైద్య విజ్ఞాన మహర్షిలా వేనోళ్లా కీర్తి గడిస్తున్నారు...అందుకే ఈ రోజున ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే పేదలకు అందించే ఆరోగ్య శ్రీ సేవల్లో ఓవరాల్ టాపర్‌గా నిలిచాడు. ఆయన అసమాన వైద్య సేవలకు జేజేలు పలికిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవాన ఆయన్ను సగర్వంగా సన్మానించుకుంది. 14ఏండ్లు గా ఆరోగ్య శ్రీ సేవల్లో సుమారు 3లక్షలకు పైగా ఓపీలు పూర్తి చేసి ఉమ్మడి, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఆయన నాడి పట్టని ఊరులేదంటే అతిశయోక్తి కాదంటారు ఆయన గురించి తెలిసి న వారెవరైనా.. ఇంతకీ ఎవరనేగా మీ సందేహం.. ప్రముఖ యూరాలజిస్ట్‌గా, మూత్ర అవయవ శస్త్ర చికిత్స నిపుణులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మెడలో వజ్రంలా మెరుస్తున్న శ్రీరాం కిడ్నీ సెంటర్ అధినేత డా.కే.గురునాథరావు.



# లక్ష్యం విసిరిన బాణం డా.కే.గురునాథరావు

## కిడ్నీ వైద్య సేవల్లో 30 ఏళ్లుగా తిరుగులేని ప్రస్థానం..

- రంగరాయ మెడికల్ కాలేజీ చరిత్రలో 9గోల్డ్ మెడల్స్ సాధించిన దిగ్గజ వైద్యుడు
- కదిలే కాలంతో పోటీపడి గెలిచిన ధీశాలి
- ఆరోగ్య శ్రీ ద్వారా మూడు లక్షల ఓపీలు, 35వేల ఆపరేషన్లు పూర్తి..
- ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నిరాడంబరుడు
- ఆయన అసమాన వైద్య సేవలకు జేజేలు పలికిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం






### ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాలో తొలి సూపర్ స్పెషాలిటీ యూరాలజిస్ట్..

### పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా..

కృష్ణా జిల్లా నందిగామ మండలం లోని లింగాలపాడు అనే చిన్న పల్లెటూ ళ్లో కొల్లూరి వెంకటేశ్వర్లు, నారాయణ మ్మ దంపతుల ముగ్గురు సంతానం (గురునాథరావు, సత్యానారాయణ, గోవిందరావు)లో పెద్ద కుమారుడు డా.కే గురునాథరావు. ఇంటికి పెద్ద కొడుకుగా పుట్టడంతో తన తండ్రికి ఉన్న ఒక్క ఎకరంతో సాగుచేసు కుంటూ పడుతున్న బాధలు తెలుసుకు న్నాడు. ఊహ తెలిసిన నాడే పిల్లవాడు తెలివిగా వ్యవహరిస్తుండటంతో అమ్మా నాన్నలు బడికి పంపారు. మొదటి నాలుగు తరగతుల్లో అసమాన తెలివితేటలు కలిగి ఉన్నందున నాడు సర్కారు బడి పంతుళ్లు ఆయనను నాలుగు, ఐదు తరగతుల పరీక్షలు ఒకే సారి రాయించారు. మంచి మార్కులు రావడంతో నేరుగా ఆరోతరగతిలో చేర్చారు. ఇలా ప్రాథమిక విద్యను స్థాని కంగా పూర్తిచేసుకుని 6,7,8 తరగ తులు పక్కనే ఉన్న కోనాయిపాలెంలో పూర్తిచేశారు. 9,10 తరగతులు నందిగామలో పూర్తిచేశాడు. ఇలా పువ్వు పుట్టగానే పరిమళిస్తుం దన్నట్టుగా మిగతా 2లో..





(మొదటిపేజీ తరువాయి..)

తనలోని ప్రతిభాపాఠవాలు చిరుప్రాయంలోనే చాటిచెప్పారు.

## కదిలే కాలాన్ని, జ్ఞానాన్ని ఒడిసిపట్టిన నేర్పరి..

నందిగామలో పదో తరగతిని అత్యుత్తమ మార్కులతో పూర్తిచేసుకున్న గురునాథరావు ఆ వెంటనే విజయవాడ సిద్ధార్థ కాలేజీలో 1980లో ఇంటర్ పూర్తిచేశాడు. అనంతరం జరిగిన ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ఏకంగా కృష్ణా జిల్లా టాపర్‌గా నిలిచి కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలో సీటు పొందారు. 1980నుండి 86వరకూ వైద్య విద్యను పూర్తిచేసి ఆ కాలేజీ చరిత్రలోనే నిలిచిపోయేలా ఏకంగా 9 బంగారు పతకాలు(గోల్డ్‌మెడల్స్) సాధించి తనలోని అసమాన వైద్య విజ్ఞాన మహర్షిని సమాజానికి సరికొత్తగా పరిచయం చేశాడు. కాలేజీలోని 125 మంది విద్యార్థుల్లో ఒకడిగా ఉన్న గురునాథరావు 12గోల్డ్ మెడల్స్‌లో ఏకంగా 9 సాధించడంతో ఆయన పేరు మారుమోగిపోయింది. అంతేకాదు ఓవరాల్ బ్యాచ్ బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్‌గా నిలిచి తనేంటో రుజువుచేసుకున్నాడు. అనంతరం చండీగఢ్ పీజీఐలో పీజీ పూర్తిచేసి 1991లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో యూరాలజీ విభాగంలో ఎంసీహెచ్‌ను పూర్తిచేసి యూనివర్శిటీ టాపర్‌గా నిలిచాడు. పూర్తిస్థాయి కిడ్నీ, మూత్ర సంబంధ వైద్యునిగా పేరుగాంచి తొలి మూడేండ్లు నిమ్స్‌లో పనిచేశారు.



## ఆరోగ్యశ్రీ సేవలకు ఆయువు పోసిన వైద్యుడు..

1995లో తొలిసారిగా ఖమ్మం గుమ్మంలో అడుగుపెట్టిన డా.కే.గురునాథరావు తొలుత ఖమ్మం వినోదా థియేటర్ సమీపంలో (మయూరి సెంటర్) పాత వెంకటరెడ్డి హాస్పిటల్‌లో శ్రీరాం కిడ్నీ సెంటర్‌ను ప్రారంభించారు. అనతికాలంలోనే ఉమ్మడి జిల్లా ప్రజలకు నాణ్యమైన అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో ఆయన పేరు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మారుమోగిపోయింది. అప్పట్లో నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ఫ్లోరైడ్ మహమ్మారితో అనేక మంది కిడ్నీ బాధితులుగా మారేవారు. వారందరికీ వైద్యం అందించి కిడ్నీ వ్యాధిని నయం చేశారు. ఇలా కిడ్నీ బాధితుల పాలిట వైద్యశాస్త్ర వారధిలా, నవప్రస్థాన సారథిలా కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఈ నేపథ్యంలోనే నాటి ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజలకు అందించడంతో డా.కే.గురునాథరావు ఎనలేని కృషిచేశారు. ఇప్పటికి 35వేల కిడ్నీ సంబంధిత ఆపరేషన్లు, మూడు లక్షలకు పైగా ఆరోగ్యశ్రీ ఓపీ సేవలు అందించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే నెంబర్ వన్‌గా నిలిచాడు. ఫలితంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన సేవలకు జేజేలు పలికాయి. రాష్ట్ర ఉత్తమ సేవా పతకాన్ని అందించి సగర్వంగా సత్కరించుకున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే డా. కే.గురునాథరావు దగ్గర కిడ్నీ వైద్యం కోసం రాని గ్రామం ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో లేవంటే అతిశయోక్తి కాదంటారు.

## పురిటిగడ్డను కన్నతల్లిలా భావిస్తారు..

ఎంత ఎదిగినా అంతగా ఒదిగి ఉండే డా. గురునాథరావు తను పుట్టి పెరిగిన లింగాలపాడు గ్రామాన్ని మాత్రం మరిచిపోలేదు. తను సంపాదించిన దాంట్లో ఎంతో కొంత దానం చేయాలన్న పవిత్ర ఆశయంతో గ్రామంలోని దేవాలయానికి రూ.15లక్షలతో గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. స్వగ్రామంలో రూ.10లక్షల వ్యయంతో సొంతంగా ఫంక్షన్ హాల్ నిర్మించారు. తాను చిన్నప్పుడు చదువుకున్న స్కూళ్లకు సైన్స్ ల్యాబ్‌కు పరికరాలు, సీసీ టీవీలకోసం వేలాది రూపాయలు అందజేశారు. కాగా డా.కే గురునాథరావు సతీమణి డా.శ్రీకళ ఖమ్మంలో సంతానసాఫల్య నిపుణులుగా, గైనకాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. వారి ఒక్కగానొక్క ముద్దుల కుమారుడు డా.నాగచైతన్య ప్రస్తుతం వైద్య విద్య చదువుతున్నారు. తాను నాలుగో తరగతి చదివే రోజుల్లో తన గురువు చిట్టా కనకరాజు నాడు గ్రామంలో వైద్యం చేసే సమయంలో గురువు దగ్గర వైద్యం నేర్చుకున్నాడు. ఇలా నూనూగు మీసాలు కూడా రాని రోజుల్లోనే డాక్టర్‌గా పిలిపించుకున్న గురునాథరావు తన జీవితంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు డాక్టర్ అని సగర్వంగా పిలుచుకునేలా చేసి బుద్ధి కుశాలిగా, సత్యశీలిగా, దార్శనికునిగా దిగ్గజ యూరాలజిస్ట్‌గా నిలిచారు. అలాగే ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనానికి డైనింగ్ హాల్‌ను డాక్టర్ గురునాథరావు ప్రధానం చేశారు.






